# కమనీయం కైలాస నాథుని బ్రహ్మోత్సవం




05 పేజీలో

17 సూర్య
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 8 మార్చి 2024 | పేజీలు 8



# రెండు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం!

**శ్రీకాళహస్తి బీజేపీకి.. తిరుపతి జనసేనకు...**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బిజెపి ఒక స్థానం నుంచి, జనసేన మరో స్థానం నుంచి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీకి ఇప్పటికే జనసేనతో పొత్తులో ఉంది. బీజేపీతో పొత్తుకోసం జనసేనాని పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం హస్తినకు వెళ్ళనున్నారు. బిజెపితో పొత్తు దాదాపుగా ఖరారు అయిందన్న ప్రచారం జరుగుతుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను రెండు రోజుల పాటు అక్కడే ఉండి పొత్తు ఖరారు, సీట్ల కేటాయింపు తదితర విషయాలను ఖరారు చేయనున్నట్లుగా తెలుస్తోంది. పొత్తు కుదిరితే అన్ని స్థానాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 12 స్థానాలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఏడు స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించింది. ఇక జనసేన తిరుపతి సీటు కోసం పట్టబడుతోంది. దాదాపుగా తిరుపతి సీటును జనసేన కేటాయించినట్లు సంకేతాలు అందుతున్నాయి. ఇందుకనుగుణంగా ఐవిఆర్‌ఎస్ సర్వే జరుగుతోంది. తొలుత పవన్ కళ్యాణ్ తిరుపతి నుంచి పోటీ చేస్తే ఎలా ఉంటుందని సర్వే జరిగింది. అనంతరం

మిగతా 2







## రెండు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం!

(మొదటి పేజీ తరువాయి...)

చిత్తూరు శాసనసభ్యుడు జంగాలపల్లి శ్రీనివాసులు అక్కడి నుండి పోటీ చేస్తే ఎలా ఉంటుందన్న విషయం మీద కూడా స్థానిక టిడిపి నాయకుల అభిప్రాయం తెలుసుకున్నారు. వీరు కాకుండా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ హరి ప్రసాద్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ రాయల్ కూడా తిరుపతి టికెట్ ని ఆశిస్తున్నారు. అయితే తిరుపతి సీటును వదులుకోవడానికి తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలు సిద్ధంగా లేరు. స్థానిక నాయకులు మాత్రం తమకే ఉండాలని గట్టిగా పట్టుబడుతున్నారు. అయితే అధిష్టానం మాత్రం జనసేనకు ఇవ్వడానికి మొగ్గుచూపారని సమాచారం. భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా నుంచి తిరుపతి, రాజంపేట పార్లమెంటు స్థానాలను, తిరుపతి, శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానాలను అడుగుతోందనీ సమాచారం. ఈ కారణంగానే తిరుపతి, రాజంపేట పార్లమెంటు స్థానాలకు ఇప్పటివరకు టిడిపి అభ్యర్థులను ఖరారు చేయలేదు. అలాగే అసెంబ్లీ స్థానాలు కూడా పెండింగ్ లో ఉన్నాయి. తిరుపతి స్థానాన్ని జనసేన కేటాయించినట్లుగా ప్రచారం జరుగుతోంది. శ్రీకాళహస్తి అసెంబ్లీ సీట్లు బిజెపికి కేటాయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ మీడియా ఇంచార్జ్ కోలా ఆనంద్ శ్రీకాళహస్తి నుంచి పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఆయన అధిష్టానాన్ని కలిసి తన మనసులోని మాటని చెప్పారు. దరఖాస్తు కూడా చేసుకున్నారు. బిజెపి తొలుత ఇచ్చిన జాబితాలో శ్రీకాళహస్తి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రెండు రోజుల కిందట నగరికి చెందిన బీసీ నేత కొండూరు అశోక్ రాజు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఆయన నగరి అసెంబ్లీ స్థానాన్ని ఆశిస్తున్నారు. అయితే ఇప్పటికే టిడిపి నగిరి అభ్యర్థిగా గాలి భాను ప్రకాష్ ను ప్రకటించింది. కావున ఇందులో మార్పు ఉండకపోవచ్చునని భావిస్తున్నారు. బిజెపికి శ్రీకాళహస్తి సీటును కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.

## ప్రజలతో మమేకం.. సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి ఏర్పాట్లపై ప్రజల సమస్యలపై గురువారం సాయంత్రం తీరు వీధిలోని పోటీ స్టాల్ వద్ద ప్రజలతో పాటు కూర్చొని మమేకమైన ఎమ్మెల్యే బియ్యపు మసూదన్ రెడ్డి, ఈ సందర్భంగా నేడు జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు స్థానిక భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు స్వామి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అలాగే నాలుగు మాడవీధుల డిజిటల్ లైటింగ్ పోల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, ఉత్తరాజ శరవణ కుమార్, సురా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు స్టేషన్ చేరిన పది ప్రశ్నాపత్రాలు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశ్నా పత్రాలు రొంపిచెర్ల పోలీసు స్టేషన్ కు గురువారం చేరాయి. ఈ నెల 14 నుంచి జరగనున్న పది పరీక్షలకు రెండు సెట్ల పేపర్లను పోలీసు స్టేషన్ లో భద్రపరిచారు. ప్రశ్నా పత్రాలను ఎస్సై కృష్ణయ్య, పులిచెర్ల ఎంఈఓ లు సిద్ధరామయ్య, తాతయ్య, డిపార్ట్మెంట్ అధికారుల సమక్షంలో సీసీ కెమెరాలు ఉన్న రూములో భద్రపరిచారు. మండలంలో రొంపిచెర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పది పరీక్షలు జరుగుతాయని అన్నారు. ఈ పరీక్షలకు మండలంలోని 8 ఉన్నత పాఠశాలలకు చెందిన 270 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.



# ఉప్పరపాలెం గ్రామ ప్రజల దప్పిక తీర్చండి

**- మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే లేడు**

**- కమిషనర్ స్పందించి తాగునీరు అందించాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి**

**మంగళం మేజర్ న్యూస్ :** తిరుపతి అర్బన్ మండలం ఉప్పరపాలెం గ్రామ ప్రజల దప్పిక తీర్చాలని గ్రామ ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం గ్రామ ప్రజలు మీడియాతో మాట్లాడారు. ఉప్పరపాలెం గ్రామంలో ఆరు నెలలు కావస్తున్న తెలుగు గంగ పైపులైను పూర్తి కాకపోవడంతో ఒక చుక్క నీరు వాటర్ ట్యాంకు కనెక్షన్ ఇప్పటివరకు మున్సిపాలిటీ అధికారులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ కూడా కాలిపోవడంతో కనీసం నిత్య అవసరానికి కూడా ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఏర్పడింది. శెట్టిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పరపాలం గ్రామాన్ని ఇటీవలే తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ విలీనం చేయడం చేసినప్పటికీ గ్రామంలో డ్రైనేజీ కాలువలు ప్రజలకు తాగు నీరు డంపింగ్ యార్డ్లు ఎలాంటి సౌకర్యాలు ఇంతవరకు మునిసిపాలిటీ అధికారులు ఏర్పాటు చేయక పోవడం దారుణమన్నారు. శెట్టిపల్లెతోపాటు శెట్టిపల్లె హరిజనవాడ, వినాయక గనర్, సీఆర్ఎస్ క్వార్టర్స్, ఉప్పరపాలెం గ్రామాలను నగరపాలకలో విలీనంచేస్తూ 2023, మార్చి 21న ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇకనైనా మునిసిపల్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్పం దించి ఉప్పరపాలెం గ్రామ ప్రజలకు తాగు నీటి సౌకర్యంతో పాటు డ్రైనేజీ కాలువలు తది తర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తు న్నారు. ఆ దిశగా సంబంధిత మున్సిపల్ కమి షనర్ సంబంధిత అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం.



# పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యం...

**- మహా శివరాత్రి పర్వదినాన శివాలయాలకు మైక్ సెట్ వితరణ చేసిన హర్షిత్ రెడ్డి**

రామచంద్రపురం మేజర్ న్యూస్: పల్లెల్లో భక్తి పాటలు వినిపించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయాలకు మైక్ సెట్ లను అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు



చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలంలో పలు గ్రామాలలో అనుపల్లిపంచాయతీలోని రేఖల చేను గ్రామంలో వెలసి ఉన్న జన్మస్థల శివాలయమునకు, బొప్పరాజు పల్లి గ్రామ సమీపంలోని వెలసి ఉన్న బుగ్గ మల్లేశ్వరి ఆలయాలకు మైక్ సెట్ లను ఆలయ కమిటీలకు అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పంపిన మైక్ సెట్ లను ఆయా ఆలయాలకు అందించారు. మహా శివరాత్రి పర్వదినాన శైవాలయాలకు మైక్ సెట్ అందజేయడం నిజంగా సంతోషించ దగ్గ విషయమని, మోహిత్ రెడ్డి విజయానికి పరమశివుని ఆశీస్సులు అందుతాయని ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు నిండు మనస్సుతో దీవెనలు అందించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రముఖ ఆలయాలకు మైక్ సెట్స్ వితరణ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే తెదేపా విజయం సాధ్యం

**రామచంద్రపురం మేజర్న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సమిష్టి కృషితోనే తెదేపా విజయం సాధ్యమవుతుందని తెదేపా చిత్తూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కోరాహరిప్రసాద్ నాయుడు, మిట్టకండిగా తెదేపా బిఎల్ఎ మహేష్ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని మిట్టకండ్రిక పంచాయతీలలో పరమాల ఏ ఏ డబ్ల్యూ లో సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలు మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత రవాణా, నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ.15 వేలు. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు పథకాలను వివరిస్తూ తమ ఓట్లను తేదాపాకు వేయాలని అభ్యర్థిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ 2024 క్యాలెండర్ను అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సురేంద్ర నాయుడు, చిరంజీవి, వీరరాఘవులు, పద్మనాభం, తెదేపా, జనసేన పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలోకి వలసలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో శ్రీకాళహస్తి మండలం ముచ్చివోల్లు, అక్కుర్తి, రేపల్లె, పల్లం గ్రామ వైసీపీ నాయకులు గురువారం చేరారు. బిళ్ల కృష్ణయాదవ్, అశోక్ యాదవ్, చెంచుకృష్ణ యాదవ్, ఆనందరెడ్డి, శ్రీరామ్ పెంచులయ్య, కృష్ణయ్య, చెంగల్ రాయలు, నక్కరాము, గౌడమాల వెంకటేష్, కోటేశ్వరరావు, నరసింహులు, పెంచులయ్య, శ్రీనివాసులు, వెంకటేష్, శీనయ్య, సుధాకర్, వెంకటరత్నం, సుబ్బులు సీతారామయ్య, నాగరాజు వారి మిత్రబృందం 200 మంది చేరారు. ఏర్పేడు మండలం, పల్లంపేట నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటి తిరిగి తెలుగుదేశం పార్టీకి మద్దత్తు ఇచ్చి గోపాలన్న పాలన తీసుకు రావాలని కోరారు, బొజ్జల సుధీర్ రెడ్డికి పూలతో, మంగళ హరతులతో ఆ ప్రాంత ప్రజలు మహిళలు స్వాగతం పలికారు. ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని ఆదరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి బొజ్జల సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# "ఓటు" ప్రతి పౌరుడి హక్కు..

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ఓటు ప్రతి పౌరుడు హక్కు, ఎన్నికల సమయంలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్, స్వీప్ ఇంచార్జ్ చిన్నయ్య పిలుపునిచ్చారు. నగర కమిషనర్ డా. జె అరుణ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం 18వ వార్డు సచివాలయంలో "ఓటు హక్కు ఆవశ్యకత" అంశం సీనియర్ సిటిజన్స్ ద్వారా 18, 19 యువ ఓటర్లకు అవగాహన కల్పించారు. సమావేశంలో భాగంగా సీనియర్ సిటిజన్స్ ద్వారా యువ ఓటర్లకు అవగాహన కల్పించారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం ఎన్నికల ఎలా జరిగేది? ఓటు హక్కును ఎలా వినియోగించుకున్నాం అనే అంశాలపై తమ అనుభవాలను యువ ఓటర్లతో పంచుతున్నారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా



వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా నమోదు సంతోషంగా ఉందని, తప్పకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు యువ ఓటర్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి భక్తులకు బిస్కెట్లు వితరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విజయభాస్కర్ మెడికల్స్, మెగా నీడ్స్ 30,000 విలువగల 15 వేలు బిస్కెట్ ప్యాకెట్లను అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకాష్ రెడ్డి, దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీహరి, సుదర్శన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులు (నంద), విజయ్ భాస్కర్ రెడ్డి, మునిరెడ్డి, కార్తిక్ రెడ్డి, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.



**అరుణ మెడికల్ ఆధ్వర్యంలో బిస్కెట్లు విరాళం:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అరుణ మెడికల్స్ రాము గుప్తా 15 వేలు విలువగల బిస్కెట్ ప్యాకెట్లను అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో ఏకాంబరం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,సుదర్శన్ రెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కృపా లక్ష్మి అన్నారు. వెదురు కుప్పం వెలుగు కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా తనతో చెప్పుకోవాలని, వారి సమస్యలను తీర్చడానికి తాను ముందుంటానని ఆమె చెప్పారు. అనంతరం కృపాలక్ష్మిని వెలుగు కార్యాలయంలో మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, స్థానిక సర్పంచ్ శిల్ప, ఏపిఎం కవిత, వెలుగు సీసీలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.



కృపా లక్ష్మిని సన్మానిస్తున్న మహిళలు

# స్త్రీ ఒక శక్తి స్వరూపిని

**- న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు**

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: స్త్రీ ఒక శక్తి స్వరూపిని అని, సమాజంలో స్త్రీ ఒక భార్యగా, ఒక తల్లిగా, సోదరిగా సామాజిక అభివృద్ధిలోనే శక్తివంతమైన పాత్ర పోషించుచున్న దని పలమనేరు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు అన్నారు. న్యాయ సముదాయంలో రానున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాని పురస్కరించుకున్న న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు, మహిళా సభ్యులు కార్యక్ర మాన్ని నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ స్త్రీ ఒక శక్తి స్వరూపిని అని, మనసమాజంలో స్త్రీ ఒక భార్యగా, ఒక తల్లిగా ,సోదరిగా సామాజిక అభివృద్ధిలోనే శక్తివంతమైన పాత్ర పోషించుచున్నదని, మన దేశ ప్రాచీన కాలం నుండి మాతృస్వామ్య వ్యవస్థకు ప్రాధాన్యత కల్పించిందని, స్త్రీలకు అన్ని రంగాలలోనూ సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు.ప్రతి స్త్రీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అలాగే మహిళా ఉద్యోగులు సమాజానికి గర్వకారణమని ఆయన తెలిపారు. మహిళలకు భారత రాజ్యాంగంలోని 15 ఆర్టికల్ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఫోక్సో చట్టం ద్వారా మహిళలను లైంగికంగా హింస నుంచి, డివిసి చట్టం గృహహింస నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు. 1908 లో న్యూయార్క్ సిటీకి సంబంధించిన 15వేల మంది మహిళలు తమకు పని గంటలను తగ్గించాలని పురుషులతో సమానమైన జీతాన్ని ఇవ్వాలని, ఓటు వేసే హక్కును కల్పించాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారని ఆ ప్రదర్శన ఫలితంగా 1999లో మార్చి 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందన్నారు. మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అలాగే మహిళల ఆశయాలను, తల్లిదండ్రుల యొక్క ఆశయాలను కచ్చితంగా నెరవేర్చాలని న్యాయమూర్తి సూచించారు. సమావేశం అనంతరం మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక సాగర్‌ను శుభ్రపరచండి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వినాయక సాగర్ కు సందర్శకులు,వాకర్స్ పెద్ద సంఖ్యలో వస్తున్నారని ఈ ప్రాంతం దుర్గంధంతోనూ, వ్యర్థాలతోనూ నిండిపోయి ఉన్నందున దీనిపై కేంద్రీకరించి శుభ్రపరచాలని సిపిఎం నేత కందారపు మురళి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి నిమజ్జనం తర్వాత వినాయకుడి విగ్రహాలు, శిధిలాలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని వాటిని శుభ్రపరచడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతున్నదని అన్నారు. మధ్యలో ఉన్న కొలనులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోయి,పచ్చటి మొక్కలతో నిండిపోయిందని,నీటి యాజమాన్య నిర్వహణ లేకపోవడం వల్ల తీవ్రమైన దుర్గంధం వెలువడుతోందని కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వాకర్స్, సందర్శకులు దుర్గంధం కారణంగా తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని తక్షణం శిధిలాలను, వ్యర్థాలను తొలగించి నీటిని శుద్ధి చేసే విధానాన్ని అమలు పరచాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు కందారపు మురళి సూచించారు.

# వన్యప్రాణుల పోషణ, సంరక్షణపై అవగాహన

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** గురువారం శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులకు స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో వన్య ప్రాణుల పోషణ సంరక్షణ ఆహార విషయాలలో అవగాహన కోసం సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2023 బ్యాచ్‌కు చెందిన ప్రథమ సంవత్సరం చదువుతున్న 82 మంది విద్యార్థులు జూకు వచ్చారు. వీరికి ఎస్వి జూకు చెందిన డాక్టర్ తోయిబా సింగ్ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ సెషన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జూక్యురేటర్ సి.సెల్వం జంతువుల యొక్క విధివిధానాల గురించి క్లుప్తంగా వివరించారు. జూ పార్కు తమ వంతు సహాయంగా విద్యార్థులు సేకరించిన 7500 రూపాయలను డిడి రూపంలో క్యూరేటరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జి. గంగరాజు, టీచర్ డాక్టర్ బి రంగమ్మ పాల్గొన్నారు.



## చింతమాకులపల్లిలో చింతతోపుకు తప్పిన అగ్ని ప్రమాదం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతమాకులపల్లి ఆర్.గోకుల కృష్ణ తండ్రి ఆర్. వెంకటరెడ్డికి చెందిన చింత చెట్లు తోపు, టమేటా, ఎదురు బొంగలుకు అగ్గి అంటుకోవడంతో వెంటనే పుంగనూరు అగ్నిప్రమాద సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే సిబ్బందితో ప్రమాద స్థలానికి వెళ్లి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. చుట్టుపక్కల వ్యవసాయ భూములు, పంటలు కలవు వాటికి వ్యాపించకుండా ప్రమాదాన్ని నివారించారు. అగ్ని ప్రమాదం నందు సుమారు నష్టం రూ.25 వేల వరకు ఉండవచ్చని అంచనా. ఈ అగ్ని ప్రమాదా నికి కారణం అజాగ్రత్త వలన జరిగినట్టు తెలుస్తోంది. ఈ అగ్ని ప్రమాదం నందు పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వైవి రాజేశ్వరి జన్మదిన వేడుకలు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవి రాజేశ్వరి పుట్టిన రోజు వేడుకలను చిత్తూరులో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఘనంగా నిర్వహించారు. మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెనుమూరు హరిబాబు నాయుడు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజు, రాము, వాసు, హేమాద్రి నాయుడు, జ్యోతి, యువరాజు నాయుడు, మనోహర్, వెంకటేష్, నారాయణస్వామి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## పవన్ కళ్యాణ్ సమక్షంలో పుల్లూరు సర్పంచ్ జనసేనలో చేరిక..

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ భవ్య శ్రీ పవన్ గురువారం విజయవాడలో జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షం లో భవ్య శ్రీ పవన్ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు... ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు పంచాయతీలో సర్పంచ్ భవ్య శ్రీ పవన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.. పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతోనే జనసేన పార్టీకి వెళ్లానని పుల్లూరు సర్పంచ్ భవ్య శ్రీ పవన్ తెలిపారు... అలాగే ఎస్ఆర్ పురం మండలంలో మాజీ ఎంపీటీసీ కూడా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుంటారని సమాచారం... ఇలా ఎన్నికల ముందు జనసేన పార్టీ చేరికతో ఎస్ ఆర్ పురం మండలంలో రాజకీయ సమీకరణలు చర్చనీయాంశంగా మారింది.

## వేలం పాటలో రూ.9.31 లక్షల ఆదాయం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ వేలం పాటలలో రూ.9.31లక్షల ఆదాయం వచ్చిందని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ అన్నారు. గురువారం రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాటలను నిర్వహించారు. ఈ వేలం పాటలలో వారపు సంత రూ.6.32లక్షలు, దినసరి మార్కెట్ రూ.1.50 లక్షలు, ప్రైవేటు బస్టాండ్ రూ.1.49 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. గత సంవత్సరం వేలం పాటల ద్వారా రూ.8.85 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది రూ.9.31 లక్షల ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ ఏడాది రూ.45,500 ఆదాయం పెరిగిందన్నారు. వేలం పాట దారులు వారం లోపల పూర్తి డబ్బు చెల్లించాలని తెలిపారు. ఈ నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, ఈవోఆర్డీ రాజేంద్ర, కార్యదర్శి నాగరాజ, వార్డు మెంబర్లు చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు శ్రీసిటీ పరిశ్రమల వితరణ

**- రూ.3.5 లక్షల విలువైన విద్యా పరికరాల పంపిణీ**

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని వివిధ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శ్రీసిటీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు 3.5 లక్షల రూపాయల విలువ గల విద్యా సామగ్రిని పంపిణీ చేశాయి. ఇందులో శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్ (ఎస్జేసీజీ) ఆధ్వర్యంలో మల్లవారిపాలెం వెస్ట్, తొండూరు సొసైటీ, మాదనపాలెం, రామచంద్రపురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలకు 2 లక్షల విలువైన ఎల్ఈడీ టీవీ, అల్మారా,స్టూడెంట్ ఛైర్లు, ఆట వస్తువులు,గ్యాస్ స్టవ్, కుక్కర్ తదితర పరికరాలను, ప్రికాల్ పరిశ్రమ ద్వారా 1.5 లక్షల విలువైన రెండు ఇండక్షన్ స్టవ్‌లు, రెండు ఎల్ఈడీ టీవీలు,కుర్చీలు,భోజన ప్లాట్లు,ఇతర ఆట వస్తువులను,రెండు వేర్వేరు కార్యక్రమాల్లో సంబంధిత అంగన్వాడీ సిబ్బందికి అందచేశారు.పరికరాల పంపిణీ కార్యక్రమాల్లో ఎస్జేసీజీ ప్రతినిధులు అకిరా (ఇసుజు మోటార్స్), ఒగావా (మియామీ ఎలక్ట్రిక్), సకాబే (ఐసాన్),ఇతాయా (నిట్టాన్),తనేగవ (ఐఎంఓపి),ప్రికాల్ ప్లాంట్ హెడ్ ప్రశాంత్, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి నిరీషా సన్నారెడ్డి పాల్గొన్నారు.శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్, ప్రికోల్ సీఎస్సార్ కార్యక్రమాలను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ ఫౌండేషన్, పరిశ్రమల భాగస్వామ్యంతో సీఎస్సార్ చర్యల ద్వారా శ్రీసిటీ సమీప ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం పట్ల ఆయన తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి గవర్నమెంట్ తర పున పట్టు వస్త్రములు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసులు పాలకమండలి మాజీ సభ్యులు సమక్షం లో సమర్పించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి నాగేశ్వర రావు, వేదపండితులు, అర్చకులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమసిపిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

## మహిళల అభివృద్ధి ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యం

### - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఏర్పేడు మండలానికి సంబంధించిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు పాల్గొని ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి మహిళలందరినీ మోసం చేశారని కానీ నేడు జగనన్న మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నేడు నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల చేశారని అందులో భాగంగా ఏర్పెడు మండలంలోని మహిళలకు రూ. 13కోట్ల 82లక్షల 52వేల 900లను వారి ఖాతాలో జగనన్న జమ చేశారన్నారు. మహిళల సాధికారత లక్ష్యంగా జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మీ అందరి ఆశీర్వాదాలు జగనన్నకు ఉండాలని కోరారు. అలాగే శ్రీకాళహస్తిలో గత పాలకులు ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్ కి లేదా మరి ఏదో ప్రాంతానికి వెళ్లి ఉండేవారని కానీ నేడు మీ ఇంట్లో మనిషి మీ ఎమ్మెల్యే నేను గెలిచినప్పటి నుండి శ్రీకాళహస్తిలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు ఎవరు ఏ సహాయం అడిగినా వెంటనే వారికి సహాయం చేస్తూ మీ ఇంట్లో మనిషిలాగ అందుబాటులో ఉంటున్నారన్నారు. ఎన్నికల అప్పుడు కనిపించే బొజ్జల వారు కావాలా లేదా అనునిత్యం మీ కుటుంబ సభ్యులు లాగా మీతోనే ఉండే నేను కావాలా అని మీరే ఆలోచన చేసి ఆశీర్వదించాలన్నారు. కరోనా సమయంలో కూడా మీ అందరికీ అందుబాటులో ఉంట నిత్యవసర సరుకులు కూరగాయలు పండ్లు, విటమిన్ టాబ్లెట్లు అలాగే ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ వస్తే వారికి బాస్మతి రైస్ చికెన్ కోడిగుడ్లు అందజేస్తూ మీకు తోడుగా ఉన్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో మా ఇంటిళ్లపాది కరోనా వచ్చి ఎంతో ఇబ్బంది పడినా కూడా నేడు మీ అందరూ ఆనందం చూస్తుంటే మాకు అవి పెద్ద బాధగా అనిపించడం లేదు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎవరు చనిపోయిన వారికి పదివేల రూపాయలు అందజేస్తూ, ముస్లిం పెళ్లి కుమార్తెకు మేనమామ సంగ్యం ద్వారా డబుల్ కాట్ మంచం బీరువా ఫ్రిడ్జ్ మొదలైనవి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికలు మరో రెండు నెలలలో సమీపిస్తుండడం నేడు ప్రజల కుటుంబం హైదరాబాదు నుండి వచ్చి ప్రతి గడపకు వెళ్లి లేని డ్రామాలాడుతూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు. నీ ఆశీర్వాదంతో 2019లో గెలిచిన నేను గెలిచినప్పటి నుండి మీ అందరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఇలానే జగన్ అన్న పై మాపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యా యాదవ్,గొర్రెల సంఘం ప్రెసిడెంట్ ప్రకాష్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు యాదవ్, జనార్దన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్, కో ఆప్షన్ మెంబర్ బత్తిశెట్టి, మాజీ ఛైర్మన్ నాగార్జున రెడ్డి, సర్పంచ్ సంగం అధ్యక్షుడు శివయ్య, కందాటి రాఘవరెడ్డి, మోహన్ రెడ్డి, మునిరెడ్డి, చంద్ర రమేష్, నారాయణ, పెరుమాళ్, పరమాల చంద్రశేఖర్,రేవతి, రమణమ్మ, పెంచలయ్య, రాజేశ్వరి, గంగాధరం, మోహన ప్రియా, జయముని, మణిరాజు, బత్తయ్య, ముని రామయ్య మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో... శరవేగంగా ప్రారంభోత్సవాలు

**గంగవరం, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను ప్రభుత్వ భవనాలను పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ శరవేగంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ స్వరాజ్య స్థాపన కై ప్రజల కోసం గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన గ్రామ వార్డు సచివాలయాలను,రైతుల కొరకు ఏర్పాటు చేయబడిన రైతు భరోసా కేంద్రాలను, మురుగునీటి కాలవలు వివిధ అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలందరూ మరోసారి దీవించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో మండలంలోని కలగటూరు, కళ్లుపల్లి, మేలుమాయి, గంగవరం, దండపల్లి, జీడిమాకులపల్లి, పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో దాదాపు 3 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన గ్రామ వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వాటర్ ట్యాంక్ నిర్మాణాలు, మురుగునీటి కాలువలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగనన్నకె దక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూసాము కాని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జనరల్ జన రంజక పాలనను అందిస్తున్నారనిఆయన పేర్కొన్నారు.ఇంత మేలు చేసే ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడైనా చూశారా అని ఇలాంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులు అందించి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను ఆయన కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ఎక్కడ అవినీతి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీరుగట్టి వెంకట రమణ, పలమనేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీటీసీ భారతి మహేష్,సర్పంచ్ చంద్రమ్మ, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరి రాజారెడ్డి, ఏటిగడ్డ శ్రీరాములు రెడ్డి, నాయకులు బద్రి,సుమంత్ (నాని )రెడ్డి ప్రసాద్, మహేష్, అనిల్, ఆనందబాబు, జమీర్‌బాషా, శివనాగేంద్ర, నాగరాజు, కెవెంకటరమణ, ఖాదర్ బాషా, అల్లాబక్షు, వెంకీ, నియాజ్, శ్రీనివాసులు, వలం టీర్లు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చెవిరెడ్డికి రోజులు దగ్గర పడ్డాయి : పులివర్తి నాని

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** ప్రజలలో తిరుగుబాటు మొదలైందని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. గురువారం "మీ ఇంటి వద్దకు.. మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, ముళ్లపూడి పంచాయితీలో పర్యటించారు. గ్రామస్తులు పులివర్తి నానికి శాలువా కప్పి, భారీ గజమాలతో స్వాగతం పలికారు. యువత టపాకాయలు కాలుస్తూ... వాయిస్తున్న డ్రమ్స్ మధ్యలో డాన్సులు వేస్తూ... మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ నమస్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. పులివర్తి నాని మాట్లాడుతూ ప్రలోభాలు, బెదిరింపులకు కాలం చెల్లిందని వైసీపీ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ప్రజలు ఇంటికి పంపిస్తారని జోస్యం చెప్పారు. కొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వ పనితీరుని పై విరక్తి చెంది ఉన్నారని చెప్పారు. 5ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. చేయలేదన్నారు. రాష్ట్రంలో నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, విద్యుత్, గ్యాస్, ఆర్టీసీ, ఇంటిపన్నులు, ఇసుక ధరలను భారీగా పెంచేశారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుకను ఫ్రీగా ఇచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపితే నేడు వైసీపీ ప్రభుత్వంకు ఇసుక ఒక ఆదాయ వనరుగా మారిందన్నారు. నాణ్యత లేని బ్రాండ్స్ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించి వాటిపై వచ్చే పర్సెంటేజీలతో దోచుకుంటున్నారని మండిపడ్డారు. కొందరు మందు ప్రియులు ప్రభుత్వ మద్యం దుకాణంలో నాసిరకం కల్తీమద్యం తాగి అకాల మరణం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**చట్టాన్ని గౌరవించిందేది టీడీపీనే:** దొంగ ఓట్ల పై చంద్రగిరి ఎమ్మెల్యే ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా పులివర్తి కుటుంబం చట్టాన్ని గౌరవిస్తూ న్యాయపోరాటంతో ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు, పోలీసులకు మెదటి తేదీన జీతాలు, డీఏలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రానికి క్రమశిక్షణ నేర్పడంతో పాటు చట్టాన్ని గౌరవించి పోలీసులకు విలువ ఇచ్చిన పార్టీ ఒక్క టీడీపీనే అని అన్నారు. అన్ని వ్యవస్థలు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు పులివర్తి నాని.. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు, జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్, ముండ్ల పుడి టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి
## గ్లాసు గుర్తుకి ఓటు వేయండి

**- జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో "జనసేన విజయ యాత్ర– కార్యక్రమంలో భాగంగా గురువారం ఏర్పేడు మండలం, సీతారాం పేట గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీ ని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు నితీష్ కుమార్, వెంకట రమణ యాదవ్, సురేంద్ర ,నాయకులు గురు ప్రసాద్, జనార్ధన్, మల్లింగుంట చిన్న మునయ్య , వెంకటముని, దుర్గ, జనసైనికులు భాను, రేవంత్, నాని, మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, శారద, కవిత ,సురేష్, జ్యోతి రామ్, గరిక సురేష్, నక్కా ప్రసాద్, హేమంత్ గౌడ్, జనసైనికులు దినేష్, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం వైభవం కైలాస నాథుని బ్రహ్మోత్సవం

### యాళివాహనంపై స్వామి రాజసం... దేవేరి దర్శనం కల్పించిన దేవదేవుళ్ళు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కైలాసనాథుడు యాళివాహనంపై దేవేరి దర్శనం భక్తులకు కల్పించారు. ఉదయం స్వామి అమ్మవార్ల వాహన సేవలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి మాజీ సభ్యులు మున్నా, బుల్లెట్ జై శ్యామ్ ఉభయ దారులు పాల్గొన్నారు. ఆలయంలోని అలంకార మండపంలో ఆలయ అర్చక స్వాములు సూరి ,రాజేష్ సారథ్యంలో స్వామి అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో దేతివిమానంగా అలంకరణలు చేపట్టారు. ఆలయంలో ప్రదక్షిణలు అనంతరం వాహనాల మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు కోలాటాలు చెక్కభజనలు మధ్య అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఆది దేవుళ్ళు చతుర్మాడవీధుల్లో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేశ్వరరావు యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

**- ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల విధులను పకడ్బం దీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఏఈ ఆర్వో, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. ఎన్నికల నియమావళి అమలుపై గురువారం సాయంత్రం వార్డ్ ప్లానింగ్, శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్వో, కమిషనర్ మాట్లాడుతూ... ఏ క్షణమైన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన వెంటనే వార్డు పరిధిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, ఓటర్లను ప్రలోభ పరిచేలా ఉన్న, రాజకీయ పరమైన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. కరెంటు స్తంభాలపై ఉన్న స్టిక్కర్లను తొలగించాలన్నారు. వార్డు స్థాయిలో ఎన్నికల నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ర్యాలీలు, సభలు సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎంసీసీ కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలను అర్థం చేసుకొని కచ్చితంగా పనిచేయాలన్నారు. రాజకీయపరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఉద్యోగులుగా దూరంగా ఉండాలన్నారు. వార్డు స్థాయిలో ఎన్నికల మార్గదర్శకాలు అమలుపై వీడియో సమావేశం ద్వారా వార్డు కార్యదర్శులకు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమావేశమై ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, ఇన్చార్జ్ ఎంహెచ్ఓ చిన్నయ్య, డీడీలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కష్టతరమైన కండక్టర్ ఉద్యోగాన్ని మహిళలు నిర్వహించడం అభినందనీయం

**- డిపిటిఓ తిమ్మాడి చెంగల్ రెడ్డి**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆర్టీసీలో కష్టతరమైన కండక్టర్ ఉద్యోగాన్ని మహిళలు బాధ్యతగా నిర్వహించడం అభినందనీయమని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) తిమ్మాడి చెంగల్ రెడ్డి కొనియాడారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్టీసీ మహిళా ఉద్యోగులకు అభినందన సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా "విన్స్" డైరెక్టర్ మరియు సెక్రెటరీ ఆర్.మీరా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిటివో చెంగల్ రెడ్డి మాట్లాడుతూ..ఆర్టీసీలో మహిళలు ఎంత కష్టమైనా ఈ ఉద్యోగాన్ని ఇష్టంతో నిర్వహిస్తూ తమ కుటుంబాలను సమర్ధవంతంగా నడుపుతూ,తోటి మహిళకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. స్త్రీ మూర్తి ఎంతో గౌరవనీయురాలని, ప్రతి తల్లి తమ బిడ్డల అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడదని స్త్రీమూర్తులను కీర్తించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అగ్రగానిగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా వారివారి వృత్తులలో విశేష ప్రతిభ కనబరచిన మహిళా ఉద్యోగులు అయిన తిరుపతి డిపో ఏఈఎం పి.చాందిని, అలిపిరి డిపో కండక్టర్ పి. గీత, మంగళం డిపో కండక్టర్ ఎ.జయంతి, శ్రీకాళహస్తి డిపో కండక్టర్ పి.సరస్వతి, తిరుపతి డిపో కానిస్టేబుల్ ఎం. కమలమ్మలను డిపిటిఓ చెంగల్ రెడ్డి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి,ప్రశంసా పత్రాలతో పాటు నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిసి డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ జి.నరసింహులు, పర్సనల్ ఆఫీసర్ ఎం. పార్థసారథి, పుత్తూరు డిపో మేనేజర్ ప్రశాంతి, ఆర్టీసీ లోని వివిధ అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ, బిఎస్. బాబు, ఇ.శివకుమార్, డి. గురునాథం,ఎస్ జె. పెరుమాళ్, తదితరులు పాల్గొన్నారు.





## మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**- ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రీజినల్ మేనేజర్ చంగల్ రెడ్డి, శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజ్యవర్ధన్ రెడ్డితో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి సమావేశమై కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు మహాశివరాత్రి సందర్భంగా చెన్నై, తలకోన, తిరుపతి, గుడిమల్లం, జీవి పురం, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, ఇతర ప్రాంతాల నుండి శ్రీకాళహస్తికి భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారు కాబట్టి ఎక్కువ బస్సులు నడపాలని, అదేవిధంగా శ్రీకాళహస్తి చుట్టుపక్కల ఉన్న ముసిలిపేడు, బత్తినయ్య కోన, గుడిమల్లంకు 10 గంటలకు, మధ్యాహ్నం 1:30 గంటలకు, సాయంత్రం 4:00 గంటలకు, శ్రీకాళహస్తి మండలం జీవీపురం కోన మల్లేశ్వర స్వామి నకు ఉదయము 10 గంటలకు, మధ్యాహ్నం ఒక1:00 గంటకు, సాయంత్రం నాలుగు గంటలకు ఆర్టీసీ బస్సులను నడుపుతామని తెలియజేశారు. ప్రజలు అవసరాన్ని బట్టి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని, అదేవిధంగా ఆర్టీసీ తరఫున ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం మంచినీళ్లు, షామీనా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆర్టీసీ సిబ్బంది కూడా భక్తుల కోసం అందుబాటులో ఉంటారని తెలియజేయడం జరిగింది. తిరుపతి డిపోలో 20 మంది ఆర్టీసీ పనిచేస్తున్న డ్రైవర్లను శ్రీకాళహస్తికి బదిలీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో సిబ్బంది కొరతను తీర్చినందుకు ఆర్టీసీ యూనియన్ నాయకులు ఏపీఎస్ఆర్టీసీ వైస్ వైస్ చైర్మన్ మిద్దెల హరిని సన్మానించడం జరిగింది.

## 15 మంది జూదరుల అరెస్టు.. రూ.29,570 నగదు స్వాధీనం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలో పేకాట ఆడుతున్న రెండు గ్రామాలపై పోలీసులు దాడి చేసి 15 మంది జూదరులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.29,570 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బండకింద పల్లె గ్రామపంచాయతీ, హనుమంతురాయుని పేటలోని వీధి దీపాల కింద పేకాట ఆడుతున్నారని అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేసి 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.14,970 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే చిచ్చిలివారి పల్లె గ్రామపంచాయతీలోని, కోటకాడ పల్లె దళితవాడలో పేకాట ఆడుతున్నారని అందిన రహస్య సమాచారం మేరకు గురువారం రాత్రి దాడి చేసి 6 మంది జూదరులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.14,600 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## లోకా ఫౌండేషన్ విద్యా విభాగ్ వార్షికోత్సవ వేడుకలు

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** గోవర్ధనపురంలోనిలోకా ఫౌండేషన్(వన్ హ్యూమానిటీ కేర్)కార్యాలయం నందు విద్యా విభాగ్ వాలంటీర్స్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపతి, సరస్వతి, లక్ష్మీదేవిని స్తుతిస్తూ ప్రార్ధన చేశారు. విద్యా విభాగం సమన్వయ కర్త హరిగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంకు సంస్థ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ జి,బి ఎన్ కండ్రిగ ఎంఈఓ ముని కృష్ణయ్య,పిఆర్ఓ బొప్పన రమేష్, ఉపాధ్యాయులు ముఖ్యులగా హాజరయ్యారు.విద్యార్థులచే రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకుంది.ఈ వక్తలు మాట్లాడుతూ సందర్భంగా లోకా ఫౌండేషన్ చేసిన, చేస్తున్న సేవలను ప్రసంశించారు.విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ 2023-24 విద్యా సంవత్సరానికి వరదయ్యపాలెం,బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 40 మంది విద్యా వాలంటీర్ లను నియమించడం జరిగింది. వారికి నెలకు గౌరవ వేతనం అందిస్తున్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే విద్య,వైద్యం ప్రధానమైనది.అవి రెండూలోకా ఫౌండేషన్కు రెండు నేత్రాలుగా పని చేస్తుండటం గమనార్హం. ఇంకా అనేక గ్రామాల్లో రక్షిత మంచి నీరు పంపిణీ, కార్యక్రమాలు చేపడుతున్న లోకా ఫౌండేషన్‌కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా అతిధులను ఘనంగా సత్కరించారు.విద్యా వాలంటీర్ లకు జ్ఞాపికలు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర, రూపేష్కుమార్, సుందర్ రెడ్డి, బందిల కుమార్, తదితర ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.



# బీసీల అభివృద్ధే ధ్యేయంగా బీసీ డిక్లరేషన్

**- తిరుపతి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డా.ఎస్ నాగరాజు**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి వెనుకబడిన తరగతుల వారు తెలుగుదేశం పార్టీ వెన్నుముకగా ఉన్నారు. అనుటలోసందేహం లేదు అని,బీసీలను రాజకియంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగఎరంగా అన్ని రంగాలలో రానిచ్చే విదంగా జయహెూ బీసీ సభలో బీసీ డిక్లరేషన్ జరిగినట్లు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల్లో 154 కులాలు ఉన్నాయని వీరిని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేలుగాను, ఎమ్మెల్సీలుగాను, కార్పొరేషన్ చైర్మన్లుగా, అవకాశం కల్పించడంతోపాటు, చట్టసభలలో బిల్లు ప్రవేశపెట్టడానికి,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కృషి చేస్తామన్నారు. బీసీలకు అంత్యంత ప్రాధాన్యత ఇస్తూ 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేసి 3వేల నుంచి 4వేల రూ. పెంచుతామన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు సమాజం లో గౌరవము,రక్షణ కల్పించేవిదంగా ప్రత్యేక పరిరక్షణ చట్టం తెచ్చి, సామజిక న్యాయ పరిశీలన కమిటీ వేసి బీసీల హక్కులను కాపాడుతామన్నారు.గతంలో పంచాయతీరాజ్ స్థానికసంస్థల్లో 34% రిజర్వేషన్ ఉండేదని,టీడీపీ అధికారంలోకి వస్తే 34% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పునరుద్ధరణ చేస్తాము అన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా ఏడాదికి 30 వేల కోట్లు చొప్పున అయిదు సంవత్సరాలకు1.5 లక్షల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించనున్నట్లు ఆ నిధులను చట్ట పరంగా వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.జనాభా దమాషా ప్రకారం బీసీ ల ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి కోసం బీసీ కులాల కార్పొరేషన్ల ద్వారా రూ. 10 వేలకోట్లు ఖర్చు చేస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన, భీమా 10లక్షలు,పెళ్లి కానుకలు లక్ష పెంచుతామాన్నారు. శాశ్వత కుల ధ్రువీకరుణ పత్రం అందచేస్తామన్నారు. బీసీ విద్యార్థుల కోసం రెసిడెన్సీయల్ స్కూల్స్ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ తిరిగి, విద్యా పథకాలు పునరుద్దరణ చేస్తామన్నారు. సంవత్సరంలో బీసీలకు ప్రత్యేక భవనాలు, కమ్యూనిటీ హాళ్ళు టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన వారు తెలుగుదేశం పార్టీని బలపరిచి జరగబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి రాష్ట్ర అభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## 50% ఓట్లు, 80% సీట్లు ఉన్న వైసీపీని ఇంకా బలోపేతం చేయాలి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు, వరదయ్యపాలెం, బిఎన్ కండ్రిగ, మూడు మండలాల పోలింగ్ బూత్ కన్వీనర్ల సమావేశం ఇందిరానగర్ లోని కేబిజీ కళ్యాణమండపం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమంకు సత్యవేడు వైసీపీ సమన్వయ కర్త నూకతోటి రాజేష్, సోషల్ మీడియా రాకేష్ టీం పాల్గొన్నారు. మండల వైసీపీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి అధ్యకతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50% ఓట్లు, 80% సీట్లు ఉన్న వైసీపీని, ఇంకా బలోపేతం చేయాలని, సోషల్ మీడియా విభాగం,జెసిఎస్ విభాగం, కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా



చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంను ప్రజలకు తెలియజేస్తూ, వైసీపీని చెరువ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి చేతులో ఉన్న సెల్ ఫోన్‌ను ఒక ప్రచార ఆయుధంగా ఉపయోగించుకోవాలి అన్నారు. మండల పార్టీ కన్వీనర్లు, జెసిఎస్ కనీన్వినర్‌లు ఇంకా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.బూత్ కమిటీలను పటిష్టపరిచి, అందుకు సహాయంగా కోర్ కమిటీని నియమించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు గృహ సారథులు సహయ సహకారం తీసుకోవాలి అని అన్నారు. ప్రతి 300 ఇండ్లకి ఒక కోర్ కమిటీ మెంబెర్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తీసుకు వెళ్ళి, రానున్న ఎన్నికలలో విజయం వైపుకు దూసుకెళ్ళాలి అన్నారు. పోలింగ్ బూత్ కన్వీనర్‌లకు మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్‌రెడ్డి, బొప్పన సోమశేఖర్, ఆరణి విద్యానాదరెడ్డిలతో పాటుగా మూడు మండలాల నాయకులు, వైసీపీ క్రియాశీలక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ శృతిభాగ్యం పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా కళాశాల ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో మహిళా ఆరోగ్యం- సమాజ సేవలో పాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శృతిభాగ్యం విచ్చేసి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా, వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అలాగే సామాజిక సేవలో మహిళలు అత్యున్నత పాత్ర పోషిస్తున్నారని, నేటి పోటీ ప్రపంచంలో మగవారితో పాటు సమానంగా అన్ని సేవా కార్యక్రమాలోను మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నుంట ఉన్నారని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందుత ఉన్నారని తెలిపారు. ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్. సీఎన్.లత మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మహిళలు తమ లక్ష్యం వైపు దృష్టి సారించి, ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, బాలసుబ్రమణ్యం ఆచారి, కార్తీక్, జోగి ప్రసాద్, లోకేశ్వర్, సిబ్బంది తేజవతి, అరుణ, లతమ్మ, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.





## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైసీపీ నేత వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. టీఎంవీ కండ్రిగ వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరమని బాలాజీ ప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాహుల్, సుబ్బలక్ష్మి, సచివాలయ సిబ్బంది, నాయకులు సురేంద్రయాదవ్, యానాదిరెడ్డి, ఎల్లయ్య, కార్యదర్శి హేమశ్రీ, వలంటీర్లు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

**- ఉత్సాహంగా మహిళా దినోత్సవం**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకొని గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మహిళలు ఆత్మస్థైర్యంతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు శక్తివంతంగా తయారైనప్పుడే కుటుంబాలు, సమాజం శక్తివంతం అవుతాయన్నారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, సీఈవోలు, ఆర్పీలు, సహాయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న ట్రాక్టర్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడి కుడికాలు లో కిక్కర్ రాడ్ ఇరుక్కుపోయినది. ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ పెద్దకం పల్లికి చెందిన ఆసాది శ్రీనివాసులు,అతని తండ్రి అసాది వెంకట్రమణ ఇద్దరూ కలసి సీలింగ్ ఫ్యాను రిపేరుకోసమని చౌడేపల్లి పట్టణం పలమనేరు రోడ్డులో గల ఎలక్ట్రిక్ మెకానిక్ వద్దకు వెళ్ళి రోడ్డు పైన తన ద్విచక్రవాహనం ఏపి03క్యూ 2173 తో బస్టాండ్ వైపు తిరుగుతుండగా గౌదమాకులపల్లికి చెందిన ధనంజయ చౌడేపల్లి నుండి రాయలపేట వైపు ట్రాక్టర్ వేగంగా వచ్చి గుద్దడంతో ద్విచక్రవాహన దారుడు కాలుపై ట్రాక్టర్ ఎక్కిదిగడంతో ద్విచక్రవాహనము కిక్కర్ రాడ్ ఆసాది శ్రీనివాసులు కుడికాలులో దిగింది.స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి సభను విజయవంతం చేయండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో జరిగే వైఎస్ఆర్సిపి సభను విజయవంతం చేయాలని ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు జనార్ధన్, స్థానిక సర్పంచ్ రజనీకాంత్ కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు ఎంపిటీసీలు నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ జరిగే సభకు ప్రతి పంచాయతీ నుండి అధిక సంఖ్యలో లబ్ధిదారులను సమీకరించాల్సిన బాధ్యత ఆయా సర్పంచులు, నాయకులు పై ఉందన్నారు. ఇప్పటినుండి సభ ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా కృషిచేసి విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సచివాలయాల కన్వీనర్ సాయి, మధుసూదన్ రాయల్, మధు రెడ్డి, శ్రీధర్ రెడ్డిలతోపాటు రాజు, శింబు, వైసిపి కార్యకర్తలు రెడ్డప్ప, సురేంద్ర రెడ్డి ,కొత్తపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసాద్ రెడ్డి

# ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు

**- తాయిలాలకు కాలం చెల్లింది**
**- మహిళా సాధికారతకు మహాశక్తి పథకం**
**- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, తాయిలాలకు కాలం చెల్లిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం రామచంద్రాపురం మండలం, నెన్నూరు పంచాయితీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. రామచంద్రాపురం మండలంలో ప్రజల నుంచి ఎన్నడూ చూడని స్పందన, ఆదరణ లభిస్తుందన్నారు. ప్రతి ఇంటి తోబుట్టువులాగా ఆదరిస్తున్నాని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పై ప్రతి ఒక్కరు అసంతృప్తితో ఉన్నారని ఆరోపించారు. ప్రజలతో మా ప్రయాణాన్ని ఇలాగే సాగిస్తామన్నారు. ప్రజల్లో కూడా మార్పు వచ్చిందని, అభివృద్ధి కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఇంత చైతన్యవంతంగా ఉండడం శుభపరిణామం అన్నారు. ప్రతి పల్లెను ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా భర్త పులివర్తి నాని లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా సాధికారతకు మహాశక్తి పేరిట నాలుగు పథకాల్ని చంద్రబాబు ప్రకటించారు. ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రతి నెలా 1500 రూపాయల చొప్పున వారి ఖాతాల్లో వేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న పిల్లల తల్లులకు ప్రతి సంవత్సరం 15వేల రూపాయలు, ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 15వేల రూపాయల చొప్పున ఈ పథకం కింద అందజేస్తారని చేశారని అన్నారు. అలాగే ప్రతి ఇంటికీ సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు తొలి మేనిఫెస్టోలో ప్రకటించారని చెప్పారు. మహిళలకు జిల్లాలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, రావిళ్ళ గిరిబాబు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, కొర్లకుంట నరసింహారెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జయహో బీసీ సభలో గాండ్ల-తెలికుల డిక్లరేషన్ ప్రకటనపట్లు హర్షం

**- గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మంగళగిరిలో ఈనెల 5 తారీఖున టీడీపీ రాష్ట్ర జయహో బీసీ సదస్సులో బీసీ డిక్లరేషన్ ప్రకటనలో భాగంగా గాండ్ల-తెలికుల-దేవతిలకుల కులస్థుల సంక్షేమం కోసం తీసుకున్న పలు నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుల సంక్షేమ అభివృద్ధికి చేయూతనిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్రకి, కమ్యూనిటీ రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలాక్షికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జీ బొజ్జల సుధీర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. గాండ్ల-తెలికుల-దేవ తిలకుల కులస్తుల అభివృద్ధికి కులవృత్తి అయిన తయారీలో ఉపయోగించే రోటరీ ఎక్స్ పిల్లర్స్ యంత్రాలకు సబ్సిడీ, గానుగ పరిశ్రమకు విద్యుత్ రాయితీ, గానుగల ద్వారా తీసిన నూనెలను దేవాలయాల్లో వినియోగించే నూనె కాంట్రాక్టర్లు ఆ కులస్తుల వారికే ఇవ్వడం నూనెల అమ్మకానికి కొన్నిచోట్ల ప్రత్యేకంగా షాపులు కేటాయించి రాయితీ ద్వారా నూనెను ఇవ్వడం,ప్రతీ నియోజకవర్గంలో సామాజిక భవనాల ఏర్పాట్లు ఇలా సామాజిక వర్గ అభ్యున్నతికోసం బీసీ డిక్లరేషన్ సభలో ప్రకటించడం జరిగిందని అదే విధముగా రాష్ట్రములో అటు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగాను,ఇటు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జీ బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేయటానికి గాండ్ల కులస్తులు సంఘటితంగా ఏర్పడి రాబోవు ఎలక్షన్లో ఓట్లు వేసి రుణం తీర్చుకుంటామని కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలియజేశారు.

## విద్యార్థులు విద్యతోపాటు వ్యాయామంపై దృష్టి సారించాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యతోపాటు శారీరక దృఢత్వం కోసం వ్యాయామం చేయాలని ముఖ్యఅతిథి ఐరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కోమల పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక సుందరరాజపురం నందు గల విజయం సి.బి.యస్.ఇ పాఠశాల నందు అత్యంత వైభవంగా క్రీడాదినోత్సవవేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కోమల విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వ్యాయామానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనంతరం చిత్తూరు పి.సి.ఆర్ ఉన్నత పాఠశాల పి ఈ డి బాలు విద్యాలచే నిర్వహించిన మార్షస్ట్, మార్చ్ డ్రిల్, ఏరోబిక్స్ ఎక్సర్ సైజ్, లెడిమ్స్, మోగా, కరాటీ, డంబెల్ డ్రిల్, శారీడ్రిల్, మ్యూజిక్ మొదలగు కార్యక్రమాలను వీక్షించారు. తదనంతరం పాఠశాల అధ్యక్షులు తేజో మూర్తి, డైరెక్టరు శైలజోమూర్తి విద్యార్థులకు మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు పాటిస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలియజేశారు. తల్లిదండ్రులు, విద్యార్థుల సహకారంతోనే ఇలాంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో పాల్గొని విజేతలయిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలతో సత్కరించారు.పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**07సిటీఆర్37 విజయం సిబి ఎస్ ఈ పాఠశాలలో క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి**



## వంద పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో సుమారు 16 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రిపై మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డిపై మండిప డ్డారు. తన సొంత ఆస్తులు పెంచుకోవ డానికి వైసిపిలో గెలిచి టిడిపిలో మంత్రి అయ్యారన్నారు. మంచి అనుభవం ఉండి గెలవలేని వారు కూడా సీఎం, మంత్రులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. పలమనేరు ప్రాంతంలో నూరు పడకల ఆసుపత్రి గతంలో ఎవరు ఊహించలేదని,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇది సాధ్యమైం దన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సిఎం జగన్ మోహన్ రెడ్డి చేపట్టారన్నారు. కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అమ్మఒడి, ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ రాజశేఖరరెడ్డి గుర్తొస్తారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్స్‌కి పోటీగా తీర్చిదిద్దారని చెప్పారు. అమర్నాథ్ రెడ్డి వైసీపీలో గెలిచి తెలుగుదేశం పార్టీకి వెళ్లి మంత్రి అయ్యారని పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండి పలమనేరుకు ఏమీ చేశావని ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డిని మంత్రి పెద్దిరెడ్డి ప్రశ్నించారు. సొంత ఆస్తులు పెంచుకోవడానికి మాత్రమే అయన మంత్రి పదవి ఉపయోగప డిందనీ, ఎమ్మెల్యేగా గెలవలేని ఒక వ్యక్తి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురించి, మంత్రి అయిన నా గురించి మాట్లాడడం సరికాదన్నారు. తన స్థాయి ఏమిటో తెలుసుకొని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపి ఎన్. రెడ్డప్ప, ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఎమ్మెల్సీ కే.అర్.జే భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆడబిడ్డగా ఆశీర్వదించండి-డిప్యూటీ సీఎం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మీ ఆడబిడ్డగా మీ చేతుల్లో పెడుతున్నానని మీరు ఆశీర్వదించి కృపా లక్ష్మిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అభ్యర్థించారు. గురువారం మండలంలోని దేవర గుడిపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో తన కుమార్తె కృపాలక్ష్మిని ప్రజలకు పరిచయం చేస్తూ ఆయన మాట్లాడారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా కృపాలక్ష్మిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంపించారని ప్రజలు పెద్ద మనసుతో దీవించి ఆమెను శాసనసభకు పంపించే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. తాను గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేశానని, ప్రజలు అర్థం చేసుకొని కృపా లక్ష్మిని గెలిపించాలని ఆయన కోరారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత ఆయనదేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ప్రజలు దీవించాలని ఆయన కోరారు. అనంతరం పెరుమాళ్ళపల్లి గ్రామంలోని పలు ప్రభుత్వ భవన నిర్మాణాలను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి, జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ ఎంపీపీ నాగరాణి, తహసిల్దారు జయంత్ కుమార్, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, గృహసారధుల మండల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ తోకల మురళి రెడ్డి, మాంబేడు మాజీ ఎంపీటీసీ బండి రోసిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

## ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత విలువైంది: జేసీ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు అత్యంత విలువైనదని ప్రతి ఒక్కరూ తమకు కావాల్సిన నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు వేయాలని అందుకు అవగాహన కూడా చాలా ముఖ్యమని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గల స్పందన మీటింగ్ హాల్‌లో అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈవీఎంపై అవగాహనను పలువురు మహిళలకు జాయింట్ కలెక్టర్ తెలియ జేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మీకు కావాల్సిన వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకు నేందుకు ఎన్నికల కమిషన్ ఈవీఎం యంత్రాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ యంత్రాల ద్వారా మీకు కావాల్సిన అభ్యర్థిని ఎంచుకునే వీలు ఉంటుందని ఈ వీఎంలపై అవగాహన చాలా ముఖ్యమని అన్నారు. జిల్లా కేంద్రంలోని కాకుండా పలు ప్రాంతాలలో అవగాహన కోసం ఈవీఎంలను ఉంచడం జరిగిందని ఎటువంటి వారైనా ఓటు వేసేం దుకు వీలుగా ఈ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ తో పాటు జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, చిత్తూరు మేయర్ ఆముద, మెప్మా పీడీ రాధమ్మ, డిఆర్‌డిఎ పిడి తులసి పలువురు మహిళలు పాల్గొన్నారు.



ఈవీఎంలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

## జీజేఎంను విమర్శించే అర్హత వీఎన్‌ఆర్‌కు లేదు

### టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు ఎడిషన్ మేజర్ న్యూస్:** చిత్తూరు శాసన సభ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గురజాల జగన్ మోహన్ పై వైకాపా చిత్తూరు సమన్వయ కర్త విజయానంద రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ వైకాపా చిత్తూరు సమన్వయ కర్త విజయానందరెడ్డి అక్రమ వ్యాపారాలు చేసి వందల కోట్లు అక్రమంగా సంపాదించి అవినీతి సంపాదనను కాపాడుకోవడానికి రాజకీయ అవతారమెత్తిన చరిత్ర మరిచిపోయి మచ్చలేని నాయకుడైన, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ విమర్శించే అర్హత విజయానంద రెడ్డికి లేదు ఎందుకంటే చిత్తూరు జిల్లాలో ఐదు పోలీస్ స్టేషన్ ల లో క్రిమినల్ కేసులు నమోదు అయ్యి పోలీసులు అరెస్టు చేయాలని వెతుకుతుండగా వారికి దొరక్కుండా విమానాలలోనే తప్పించుకు తిరిగిన నేరస్తుడు విజయానంద రెడ్డి చివరకు 2014 లో అప్పటి ప్రభుత్వం విజయానంద రెడ్డి పై పీడీ యాక్ట్ ప్రయోగించి జైల్లో పెట్టడం జరిగినది ఇది నిజమా కాదా అనేది విజయనంద్‌రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని ఇది నిజమని మీడియా వేదికగా మేము నిరూపించడానికి సిద్ధం విజయానందరెడ్డి సిద్ధమా అని పత్రిక ముఖంగా సమాధానం చెప్పాలని కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గురజాల జగన్ మోహన్ జిజేయం ట్రస్టు ద్వారా చిత్తూరు నియోజక వర్గంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు, విద్యార్థులకు, చిరు వ్యాపారస్తులకు అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ తను పుట్టిన ఊరికి నియోజక వర్గానికి తన ట్రస్టు ద్వారా కోట్ల రూపాయల ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు తన కష్టార్జితంతో సంపాదించిన సొంత నిధులను వెచ్చించి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన సేవాగుణం గల వారు గురజాల జగన్ మోహన్ అని అన్నారు మాజీ ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యే లు జడ్పీ చైర్మన్ వారి కుటుంబ సభ్యులు ఆయనకు మద్దతు తున్నారు అని చెబుతున్న విజయానంద రెడ్డికి ఉన్న ఒక ఎమ్మెల్యే కూడా మద్దతు ఇవ్వకుండా పార్టీ మారిపోయారు. అనంతరం చిత్తూరు నియోజకవర్గ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు ప్రభుతేజ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో ఓడిపోతామని భయంతో వైసిపి నాయకులు ఎదవ డివిజన్లో నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలలో భాగమైన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తుంటే కుట్రపూరితంగా పోలీసు ద్వారా అడ్డుకోవడం జరిగిందన్నారు. అక్రమ కేసులకు అంత భయపడేది లేదని గురజాల జగన్మోహన్ అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ గురజాల జగన్ మోహన్ బెంగళూరు నగరంలో తన కష్టార్జితంతో సంపాదించుకొని తన సొంత నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తుంటే జీవించుకోలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని అనేక కేసులలో నేరస్తుడుగా ఉన్న విజయానంద రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న
టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

## టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు విశాఖపట్నం కు చెందిన హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత పువ్వాడ శేష మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు రూ.కోటి విరాళం అందజేశారు ఈ మేరకు గురువారం జేఈవో బంగ్లాలో ఈవో ఏవి ధర్మారెడ్డిని కలసి విరాళం డీడిని అందజేశారు.



ఈవోకి విరాళం డీడీని అందజేస్తున్న దాతలు పువ్వాడ శేష మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

# మడకశిర, పెనుకొండ శంఖారావం దృశ్యాలు





# ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుంది

## నారా భువనేశ్వరి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు పూర్తిగా అండగా నిలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గురువారం రెండవ రోజు పర్యటన కొనసాగింది. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా అక్రమ అరెస్టు నేపథ్యంలో మృతి చెందిన ప్రతి కుటుంబాన్ని పరామర్శించడమే లక్ష్యంగా నారా భువనేశ్వరి అన్ని జిల్లాలు పర్యటిస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గుత్తి మండలం లో ఆమెకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆమెకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం గుత్తి మండల పరిధిలోని బేతాపల్లి గ్రామంలో జయమ్మ కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి పార్టీ అండగా నిలుస్తుందని మూడు లక్షల చెక్కును అందజేశారు.

గుత్తి మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 9న మృతి చెందారు. దీంతో వారి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో గురువారం గ్రామానికి చేరుకొని ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు మూడు లక్షల చెక్కును అందజేశారు. పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను అండగా నిలిచేందుకు ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.









## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో వైసీపీ రెబల్ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, వైస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి, మాజీ ఎమ్మెల్సీ గౌరవాని శ్రీనివాసుల్లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో  వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## కబ్జాకేది కాదు అనర్హం – గుట్టయితే మాది కట్టయితే మీది అంటున్న కబ్జాదారులు!

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో గుట్ట, చెట్టు, కట్టలను సైతం వదలని కబ్జాదారులు. మండలంలో పుంగనూరు–పులిచెర్ల రోడ్డు విస్తరణలో భాగంగా రహదారి విస్తరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ నేపత్యంలో రోడ్డు కు ఇరువైపులా ఉన్న భూములు ఆకాశాన్ని అంటు చున్నాయి. ఇదే అదునువుగా భావించిన కబ్జాధారులు గుట్టను సైతం వదలడం లేదు. కనిపించిన భూములను వదలడం లేదు. ఎక్కడ భూములను అక్కడే కబ్జాచేస్తున్నారు. కబ్జా చేసిన తర్వాత అమ్మేస్తున్నారు. కానీ దీనిపైన ఎటువంటి చర్యలు లేవు. ఇకనైనా రెవిన్యూ అధికారులు గుట్టలను సైతం కబ్జా కోరలనుండి కాపాడాలని ప్రజలు కోరుచున్నారు.



## టిడిపి నాయకురాలు అనారోగ్య సమస్య

కార్వేటి నగర్ మేజర్ న్యూస్  గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం ముక్కరానపల్లి  పంచాయతీ గంగమాంబపురం టిడిపి నాయకురాలు రాజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ గంగాధర నెల్లూరు  నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ గారి తమ్ముడు నిధి  కార్వేటి నగరం  మండలం పార్టీ అధ్యక్షుడు చంగల్ రాయల యాదవ్, గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి మరకాలకుప్పం సుధాకర్ , తంగరాజు, చంద్రమోహన్ రెడ్డి, గోపిరెడ్డి, మహేష్ రెడ్డి, మునీంద్ర రెడ్డి, కుమార్, చిరంజీవి,మోహన్ రెడ్డి, మునిరత్నం , గిరి, గోవిందస్వామి, పాండు తదితరులు వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి నివాళులర్పించారు.

## ఎస్సీ హాస్టల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** పట్టణం లోని బారుల యస్సి హాస్టల్ లో ఈ సారి పదో తరగతి చదువుచున్న విద్యార్థులకు విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఉత్తరాది హరిప్రసాద్,ఆయన సతీమణి గీత పిల్లలకు ఎక్జామ్ ప్యాడ్లు,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏ.యస్.డబ్లూ నరసింహులు,పుంగనూరు గర్ల్స్ హాస్టల్ వాణి, బ్యాంకురెడ్డెప్ప,హాస్టల్ వార్డెన్ సురేష్ బాబు,పుంగనూరు వార్డన్  విజయభాస్కర్ రెడ్డి,చౌడేపల్లి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ దీపారాణి,సదుం బాయిస్ హాస్టల్ వార్డెన్ సరీఫ్ భాషా,మురళీ ,హాస్టల్ సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.

